
నిర్మల్ అర్బన్ : నిర్మల్ వాసులతో మాట్లాడుతున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి


గులాబీ సైన్యం : తాంసి : జోగు రామన్న సమక్షంలో కాంగ్రెస్, బీజేపీ నుంచి భారీగా బీఆర్‌ఎస్‌లోకి చేరిన నేతలు

# బ్రహ్మారథం

## బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులకు జన నీరాజనం

- పది నియోజకవర్గాల్లో దూసుకుపోతున్న గులాబీ సైన్యం
- మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ.. ఇంటింటికీ తిరుగుతూ..
- ఇంకా బయటికి రాలేకపోతున్న ప్రతిపక్ష పార్టీల నాయకులు

మంచిర్యాల, నవంబర్ 5(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఉదయం లేచింది మొదలు పడుకునే వరకు ప్రజల్లోనే ఉంటూ దూసుకు పోతున్నారు. బీఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ, ఇంటింటికీ తిరుగుతూ ప్రతి ఒక్కరినీ కలుస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. దీనికి తోడు ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మల్, భైంసాలో పర్యటించడం, 7వ తేదీన మందమర్రి, 8వ తేదీన బెల్లంపల్లి, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ నియోజకవర్గాలకు రానుండడంతో ఉత్సాహం రెట్టింపయ్యింది. సభలను విజయవంతం చేయడంతోపాటు, ప్రచారాస్త్రంగా సీఎం 'ప్రజా ఆశీర్వాద సభ'లను అభ్యర్థులు వాడుకుంటున్నారు. బీఆర్‌ఎస్ పార్టీ దూకుడు ముందు ప్రతిపక్షాలు తెల్లముఖం వేస్తున్నాయి. మొన్ననే అభ్యర్థులను ప్రకటించినా.. అన్ని నియోజకవర్గాల్లో ప్రచారం చేయలేక చతికిల పడుతున్నాయి. ప్రచారం చేసేందుకు బయటికొస్తే సొంత పార్టీలోని అసమ్మతివాదులు ఎక్కడ ఇబ్బంది పెడుతారో, ఎక్కడ అడ్డుపడుతారోననే భయంతో అభ్యర్థులు వణికిపోతున్నారు. టికెట్ ఆశించిన వారిని బుజ్జగించేందుకు, వారిని ప్రసన్నం చేసుకునేందుకు ముప్పుతిప్పలు పడుతున్నారు. ఈ పనులన్నీ అయి ప్రచారం మొదలు పెట్టేలోగా పుణ్యకాలం కాస్త పూర్తయ్యే ఛాన్స్‌లే ఎక్కువగా కనిపిస్తున్నాయి. వాళ్లు అన్ని సర్దుకొని బయటికి వచ్చేలోగా బీఆర్‌ఎస్ ఒక దఫా ప్రచారం పూర్తి చేసుకొని, రెండో రౌండ్ మొదలుపెట్టేలా ఉండడంతో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు, నాయకులు నారాజ్ అవుతున్నారు.

### పది మంది రణక్షేత్రంలోనే..

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పది నియోజకవర్గాల్లో అభ్యర్థులు రోజూ ప్రచారంలోనే ఉంటున్నారు. అభ్యర్థులు ఆదివారం నిర్వహించిన ప్రచార కార్యక్రమాలకు జన నీరాజనం పట్టారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న హమాలీవాడ, మహాలక్ష్మివాడ, సుందరయ్యనగర్, డాల్డ కంపెనీ ఏరియాల్లో ప్రచారం నిర్వహించారు. బోథ్ అభ్యర్థి అనిల్ జాదవ్ తలమడుగు మండలం రుయ్యాడి, తలమడుగు, ఇచ్చోడ మండలం ముక్రా(బీ) గ్రామాల్లో ప్రచారం చేశారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య బెల్లంపల్లితో


ముథోల్ : రోడ్ షో లో అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

పాటు బెల్లంపల్లి రూరల్ ఏరియాల్లోని గ్రామాల్లో, తాండూర్ మండలంలో ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్ రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆర్కే-4లో ప్రచారం చేశారు. మందమర్రి మండలంలోని పలు గ్రామాలకు చెందిన 300 మందిని పార్టీలో చేర్చుకునే కార్యక్రమంలో పాల్గొన్నారు. మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు మంచిర్యాల మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో, యువనాయకుడు విజిత్ నస్పూర్‌లో ఇంటింటి ప్రచారం చేశారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున నిర్వహించిన చేరికల కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగజ్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప ఆదివారం సంతలో ప్రచారం చేశారు. నిర్మల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి ఇంద్రకరణ్‌రెడ్డి సోన్ మండలం, నిర్మల్ పట్టణంలోని ప్రలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించి, పలు సమావేశాలు, చేరికల్లో పాల్గొన్నారు. ముథోల్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డి తానూర్ మండలంలోని పలు గ్రామాలు, ముథోల్‌లో ప్రచారం చేసి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ పెంబి మండలంలో ప్రచారం చేసి, పలువురు బీజేపీ నాయకులను బీఆర్‌ఎస్ పార్టీలో చేర్చుకునే కార్యక్రమంలో పాల్గొన్నారు.


జై తెలంగాణ: తలమడుగులో నిర్వహించిన సమావేశంలో పార్టీలో చేరుతున్న వారికి గులాబీ కండువా కప్పుతున్న ఆదిలాబాద్ నియోజకవర్గ అభ్యర్థి జోగు రామన్న, బోథ్ అభ్యర్థి అనిల్ జాదవ్, మాజీ ఎంపీ జీ నగేశ్


ఉట్నూర్ : ప్రచారంలో జాన్సన్ నాయక్‌తో సెల్ఫీ తీసుకుంటున్న యువత


గులాబీ దళం: ఖానాపూర్ టౌన్ : మస్కాపూర్‌లో ఆత్మీయ సమావేశానికి హాజరైన బీఆర్‌ఎస్ శ్రేణులు


చికెన్ కొడుతా.. ఓటడుగుతా: ఆదిలాబాద్ రూరల్ : ఆదిలాబాద్‌లో ప్రచారంలో భాగంగా చికెన్ కొడుతున్న మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్


కోటపల్లి : మల్లంపేటలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ మధూకర్, నాయకులు


తాంసి(తలమడుగు) : సమావేశంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు, ప్రజలు


బాసరలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

అవ్వా ఇదే కారు.. ఇదిగో మన సారు: లోకేశ్వరం: ముథోల్ నియోజకవర్గం లోకేశ్వరంలో ప్రచారం నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ లోలం శ్యాంసుందర్





కాసిపేట : సోమగూడెంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెజ్జూర్ : ఎమ్మెల్యే కోనప్పకు తిలకం దిద్దుతున్న గిరిజన మహిళలు





పూరీ.. ఓటు కోరి : ఉట్నూర్ రూరల్ : దంతన్‌పెల్లి హోటల్‌లో పూరీలు చేస్తూ ప్రచారం చేసిన ఎంపీపీ, బీఆర్‌ఎస్ నాయకులు




బెజ్జూర్ : సోమినిలో సభా స్థలికి బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ర్యాలీగా వస్తున్న ఎమ్మెల్యే కోనప్ప


సీసీసీ నస్పూర్ : పార్టీలో చేరిన వారితో బీఆర్‌ఎస్ నాయకులు


ఆదిలాబాద్‌లో ఎమ్మెల్యే జోగు రామన్న సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న యువకులు


ముథోల్ : మాజీ వైస్ ఎంపీపీకి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ముథోల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి విఠల్‌రెడ్డి

మంచిర్యాల టౌన్ : లక్ష్మీనగర్‌లో కార్యకర్తలతో కలిసి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు


ఇచ్చోడ : మాట్లాడుతున్న బోథ్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్


ఇచ్చోడ: ప్రచార రథం నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్